www.sathyavelugu.com

సత్య వెలుగు

జాతీయ తెలుగు దినపత్రిక

PRGI : APTEL/26/A6853

మా కలం - సమాజానికి వెలుగు

ప్రచురణ : అంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 01 | సంచిక : 48 | ఎడిటర్ : డా. కుంపటి సురేష్ | శనివారం 3 అక్టోబర్ 2026 | పేజీలు : 4 | వెల : 2

మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిలో

నివాళులర్పించిన వైయస్ జగన్



సత్య వెలుగు తాడేపల్లి బ్యూరో

మహాత్మా గాంధీ, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి పురస్కరించుకొని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని తన నివాసంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య సమరానికి మహాత్మా గాంధీ అందించిన సేవలను, దేశ నిర్మాణంలో లాల్ బహదూర్ శాస్త్రి పోషించిన పాత్రను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మల్లాది విష్ణు, దేవినేని అవినాష్, రాయన భాగ్యలక్ష్మి, పూనూరు గౌతమ్‌రెడ్డి, వంగవీటి నరేంద్ర, అంకంరెడ్డి నాగనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



నాటి యువగళం హామీ.. నేడు గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా సాకారం!

- 'యువగళం' పాదయాత్ర హామీని నెరవేర్చిన కూటమి ప్రభుత్వం
- రాయలసీమలో రూ. లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం
- మదనపల్లె వేదికగా ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ప్రారంభించిన సర్కార్
- 'సీడ్ టు షిప్‌మెంట్' విధానంలో ఉద్యాన రైతులకు పూర్తిస్థాయి చేయూత
- ప్రపంచానికే 'ఫ్రూట్ బౌల్'గా

అనంత్ అంబానీ రాష్ట్ర ముద్దుబిడ్డ

- అనంత్ అంబానీని ఆత్మీయ ఆలింగనం చేసుకున్న చంద్రబాబు
- మదనపల్లెలో రూ.లక్ష కోట్ల గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన
- నన్ను ఏపీ బిడ్డగా చూడాలంటూ అనంత్ అంబానీ భావోద్వేగ ప్రసంగం
- ఎమోషనల్ గా స్పందించిన చంద్రబాబు
- కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి నిర్మల, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- రాష్ట్ర అభివృద్ధిలో రిలయన్స్ భాగస్వామ్యం కావాలని సీఎం ఆకాంక్ష



సత్య వెలుగు అమరావతి

"అనంత్ అంబానీ... మీరు ఆంధ్రప్రదేశ్ ముద్దుబిడ్డ" అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీని ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో శుక్రవారం జరిగిన గ్లోబల్ హార్టికల్చర్ హబ్ శంకుస్థాపన కార్యక్రమంలో ఈ అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అనంత్ అంబానీ ప్రసంగం అనంతరం, ముఖ్యమంత్రి స్వయంగా ఆయన వద్దకు వెళ్లి అభినందించి, ఆప్యాయంగా హత్తుకోవడం సభలో ఉన్నవారిని ఆకట్టుకుంది. అంతకుముందు, సభలో ప్రసంగించిన అనంత్ అంబానీ ఆంధ్రప్రదేశ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి - మిగతా3లో



రాయలసీమ రైతుల తల రాతలు మారబోతున్నాయి

- రాయలసీమలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు అంకురార్పణ
- మదనపల్లెలో శంకుస్థాపన చేసిన నిర్మలా సీతారామన్, చంద్రబాబు
- రైతులకు సాంకేతికతను అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్న పవన్



తెలంగాణలో భారీగా పెరిగిన ఆటో ఛార్జీలు

- 12 ఏళ్ల తర్వాత పెంపు
- తెలంగాణలో 12 ఏళ్ల తర్వాత సవరించిన ఆటో ఛార్జీలు
- కనీస ఛార్జీ రూ. 30, ఆ తర్వాత కిలోమీటరుకు రూ. 14గా నిర్ధారణ
- రాత్రి 11 నుంచి ఉదయం 5 వరకు ఒకటిన్నర రెట్లు అధిక ఛార్జీ
- మూడు నెలల్లో మీటర్లు మార్చాలని డ్రైవర్లకు ఆదేశాలు
- పెరిగిన ఖర్చుల దృష్ట్యా ప్రభుత్వ కమిటీ సిఫారసులతో నిర్ణయం

డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా అల్పాహార పథకం



గాంధీకి వ్యతిరేకంగా ఉన్న గాడ్సే భావజాలాన్ని తిప్పికొట్టాలి

- గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి
- గాడ్సే భావజాలాన్ని ప్రతిఒక్కరూ తిప్పికొట్టాలని పిలుపు
- గాంధీ ఆశయాల స్ఫూర్తితోనే తమ ప్రజా ప్రభుత్వం పాలన
- అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు
- వివక్ష లేని సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ

సత్య వెలుగు హైదరాబాద్

గాంధీ జయంతిని పురస్కరించుకుని జాతిపిత మహాత్మా గాంధీకి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘన నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాల స్ఫూర్తితోనే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, వివక్ష లేని సమాజ నిర్మాణమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం - మిగతా3లో



బీజేపీలో చేరిన సీరియల్ నటులు..

- ఆహ్వానించిన రాంచందర్ రావు
- బీజేపీలో చేరిన స్వర్ణలత తదితర నటులు
- సామాన్యులను కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్టించుకోవడం లేదని రాంచందర్ రావు విమర్శ

- పాఠశాలల్లో అల్పాహార పథకం..
- సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- సెంట్రలైజ్డ్ కిచెన్ల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌తో ఒప్పందాలు
- నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లలో వంటశాలల కోసం ముందుకొచ్చిన ప్రైవేటు సంస్థలు
- నవంబర్ 30 కల్లా ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- ఆహార నాణ్యత పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచన



సత్య వెలుగు హైదరాబాద్

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అమలు చేయనున్న అల్పాహార పథకం ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగవంతం చేశారు. డిసెంబర్ 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించేందుకు వీలుగా నవంబర్ 30 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పథకంలో భాగంగా సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందాలు నేడు ముఖ్యమంత్రి సమక్షంలో జరిగాయి. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో, అత్యాధునిక వంటశాలల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌కు మద్దతుగా జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు ముందుకొచ్చాయి. నాగర్‌కర్నూల్‌లో కిచెన్ ఏర్పాటుకు జున్నా సోలార్ సిస్టమ్స్ తరఫున సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈఓ అనిల్ బాబు రూ. 5.17 కోట్ల చెక్కును, వికారాబాద్‌లో కిచెన్ ఏర్పాటుకు చైన్ ల్యాబ్స్ ఇండియా తరఫున ప్రతినిధి డి. సుమంత్, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ రూ. 4 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి చేతుల మీదుగా హరేకృష్ణ ఫౌండేషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు అందించే ఆహారంలో కేలరీలను లెక్కించేందుకు ప్రత్యేక యాప్‌లను వినియోగించాలని సూచించారు. స్థానిక ఆహారపు అలవాట్లకు అనుగుణంగా మెనూ ఉండాలని, ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం దీర్ఘకాలం కొనసాగేలా సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని ఆదేశించారు. విద్యార్థుల్లో పోషకాహారం విలువలను పెంచి, హాజరుశాతాన్ని మెరుగుపరచడమే ఈ పథకం - మిగతా3లో

రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉండదు

- ఇతర రాష్ట్రాల నుంచి 19,000 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడి
- యాదాద్రి థర్మల్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో నడిపేందుకు ప్రయత్నాలు
- కరవు పరిస్థితులపై ప్రతిపక్షాలు అనందపడుతున్నాయి
- నల్గొండకు 5,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తా



సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాల్సిందే

మహారాష్ట్ర రాజధాని ముంబయిలో శుక్రవారం కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన జరిగింది. సర్ ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్న సీజేపీ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది. ఈ క్రమంలోనే అభిజిత్ దీపే నేతృత్వంలోని సీజేపీ పిలుపు మేరకు ముంబయి శివాజీ పార్క్‌లో నిరసనకు వేలాది మంది యువకులు, విద్యార్థులు, పౌర సమాజ ప్రతినిధులు తరలివచ్చారు. ఈ ఆందోళనలో గాంధీ కుటుంబానికి చెందిన తుషార్ గాంధీ, ప్రముఖ బాలీవుడ్ నటులు షబానా అజ్మీ, నసీరుద్దీన్ షా, సంగీత దర్శకుడు విశాల్ దద్లానీ కూడా పాల్గొని మద్దతు తెలిపారు. రాజకీయ పార్టీలు శివసేన, మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన పార్టీలు కూడా నిరసనకు తమ మద్దతు ప్రకటించాయి. నిరసనకారుల్ని ఉద్దేశించి ప్రసంగించిన సీజేపీ నాయకుడు అభిజిత్ దీపే, నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అసమర్థంగా ఉందని విమర్శించారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు జరిగిన 2 నెలల వ్యవధిలోనే మరోసారి తాము నిరసన చేపట్టాల్సి వచ్చిందని అన్నారు. మరోవైపు సీఈసీ తప్పక రాజీనామా చేయాల్సిందేనని, నేర విచారణ ఎదుర్కోవాల్సిందేనని దాదర్‌లో జరిగిన నిరసనలో సీజేపీ నాయకుడు అజింక్యా శిందే డిమాండ్ చేశారు. ఇంకా దిల్లీ పోలీసులు మళ్లీ క్రూరంగా ప్రవర్తించారని, మారండి లేకపోతే తామే మారుస్తామని సీజేపీ నాయకుడు సౌరవ్ దాస్ హెచ్చరించారు. అంతకుముందు అక్టోబర్ 2న శివాజీ పార్క్‌లో మధ్యాహ్నం 4 గంటలకు నిరసన చేపడతామని సీజేపీ ముందుగానే హెచ్చరించింది. పోలీసుల నుంచి అనుమతి లభించకపోయినప్పటికీ నిరసన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో యువత తరలివచ్చింది. నిరసన నేపథ్యంలో శివాజీ పార్క్ పరిసరాల్లో భారీగా పోలీసులు, భద్రతా సిబ్బందిని మోహరించారు. సమీపంలోని దాదర్ రైల్వే స్టేషన్ నుంచి వచ్చే మార్గాల్లో బారికేడ్లను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ పెద్ద సంఖ్యలోనే యువత శివాజీ పార్క్ వద్ద నిరసన ప్రాంతానికి చేరుకుంది. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ త్రివర్ణ పతాకాలతో పాటు వివిధ ప్లకార్డులను ప్రదర్శించారు.



సర్‌పై సీజేపీ ఆరోపణలు

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పారదర్శకత ఉండాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. 2025 ఓటర్ల జాబితాను మార్చకుండా నిలిపివేయాలని కోరుతోంది. ఇటీవల ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి- సర్ ప్రక్రియు సంబంధించి కొన్ని నిర్ణయాలు, ఉత్తర్వులపై 10 నెలల్లో 14 సార్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు జాతీయ మీడియా కథనం పేర్కొంది. ఈ నివేదికల ఆధారంగానే పలు ప్రతిపక్ష పార్టీలతో పాటుగా సీజేపీ కూడా సీఈసీ రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తోంది. అయితే మరోవైపు ఎన్నికల సంఘం మాత్రం ఈ ఆరోపణల్ని ఖండించింది. సర్ ప్రక్రియ సహా ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయాలన్నీ ముగ్గురు సభ్యుల ఎన్నికల కమిషన్ ఏకగ్రీవంగానే తీసుకున్నవని స్పష్టం చేసింది.

సీజేపీ చేపట్టిన నిరసనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. ఎన్నికల సంఘం కమిషనర్లు ఇప్పటికే అన్ని అనుమానాలకు వివరణ ఇచ్చారని, ప్రతిపక్షాలు నకిలీ కథనాలు వ్యాప్తి చేస్తున్నాయని, దీనిని ప్రజలు నమ్మరని వ్యాఖ్యానించారు. మరోవైపు మహారాష్ట్ర మంత్రి, బీజేపీ నేత ఆశిష్ షెలార్ కూడా సీజేపీ నిరసనలపై తీవ్ర స్థాయిలో విరు చుకుపడ్డారు. ఈ ఆందోళనలను రాజ్యాంగ విరుద్ధ చర్యగా అభివర్ణించారు. సర్ ప్రక్రియపై ఏమైనా అభ్యంత రాలు ఉన్న ట్లయితే న్యాయపరంగా, రాజ్యాంగ బద్ధంగా ఎదుర్కోవాలని, వీధుల్లోకి వచ్చి అరాచకం సృష్టించడం సరికాదన్నారు.

జెన్ నెక్ట్స్ ముంబయి కౌంటర్ ప్రొటెస్ట్

మరోవైపు కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలకు వ్యతిరేకంగా 'జెన్ నెక్ట్స్ ముంబయి' పేరిట ఓ వర్గం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టింది. సీజేపీ నాయకులు రాజ్యాంగాన్ని దిగజార్చేలా మాట్లాడుతున్నారని, రాజ్యాంగ పరిరక్షణ కోసమే తాము ఇక్కడ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నట్లు సదరు బృందం ప్రతినిధులు చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే పోలీసులు పరిస్థితుల్ని నిశితంగా పరిశీలిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు.

కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

ఎస్ఐఆర్‌పై వివాదం వేళ కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితా సవరణ పూర్తైన ప్రాంతాలలో తొలగించిన, విస్మరించిన అర్హులైన కొత్త ఓటర్లను తక్షణమే ఓటరు జాబితాలో చేర్చేందుకు ఒక ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించాలని రాష్ట్ర ఎన్నికల అధికారులను ఆదేశించింది. దీంతో తాజాగా సర్ ప్రక్రియలో తొలగించిన ఓట్లు మళ్లీ ఓటర్ల జాబితాలో చేరనున్నాయి. అలాగే కొత్తగా 18 ఏళ్లు నిండినవారు తొలిసారి ఓటు నమోదు చేసుకునేందుకు అవకాశం లభించనుంది. ఎస్ఐఆర్ ప్రక్రియపై దేశవ్యాప్త ఆందోళనలు, నిరసనల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం దిగొచ్చింది. చట్ట విరుద్ధంగా ఓట్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదులో అవకతవకలు జరిగాయంటూ సర్ ప్రక్రియను యువత, ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో వ్యతిరేకించడంతో ఈసీ గతంలో తీసుకున్న నిర్ణయాలను ఒక్కొక్కటిగా వెనక్కి తీసుకుంటోంది. ఇటీవల ఫారం-6 రూల్స్‌లో మార్పులు చేసింది.

సీఈసీని తొలగించాలంటూ జంతర్ మంతర్ నిరసనలు



కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆప్, యూత్ కాంగ్రెస్, పలు స్టూడెంట్ యూనియన్‌లు శుక్రవారం జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టాయి. 'సేవ్ డెమెక్రసీ' పేరుతో చేపట్టిన ఈ ఆందోళనలకు దిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించినప్పటికీ, యూత్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) వెనక్కు తగ్గలేదు. దీనితో జంతర్ మంతర్ వద్దకు చేరుకున్న ఆప్ నేతలు ఆతిశీని, సౌరభ్ భరద్వాజ్‌ను, సుమారు 150 మంది ఆప్?, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనితో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు, ఆందోళనకారుల మధ్య తోపులాట జరిగింది. వారిని అడ్డుకునేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ద్వారా అక్రమంగా ఓటర్లను పెద్ద ఎత్తున తొలగించారంటూ సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయన సీఈసీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జంతర్ మంతర్ వద్ద యూత్ కాంగ్రెస్, ఆప్ కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. దీనితో అనుమతి లేకుండా నిరసనలు చేస్తున్నారంటూ దిల్లీ ఆప్ అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్, ఎమ్మెల్యే సంజీవ్ ఝాలను దిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు జంతర్ మంతర్ వద్దకు వెళ్లకుండా ఆప్ నేత, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్‌ను నార్త్ అవెన్యూ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. తాము శాంతియుతంగా నిరసన తెలుపుతున్నప్పటికీ, తనను, ఝాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని ఆప్ నేత భరద్వాజ్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. తమను అరెస్టు చేసినప్పటికీ, ఆందోళనలు కొనసాగించేందుకు, జంతర్ మంతర్ వద్దకు చేరుకోవాలని ఆప్ పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులను ఆయన కోరారు. తమ నిరసనలకు అనుమతి లేదని పోలీసులు చెప్పారని, అయితే ప్రజాస్వామ్యంలో తన నిరసనలు చేయడానికి అనుమతి అవసరమా అని ఆయన ప్రశ్నించారు. "సుమారు వారం రోజుల క్రితమే తాము జంతర్ మంతర్ వద్ద నిరసనలకు అనుమతి కోరుతూ పోలీసులకు లేఖ ఇచ్చాం. అయినప్పటికీ వారు అనుమతి ఇవ్వలేదు. అందుకే మా ఆందోళనలను వ్యక్తం చేయడానికి, మా ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకుంటున్నాం" అని సౌరభ్ భరద్వాజ్ పేర్కొన్నారు. జంతర్ మంతర్ సమీపంలోని పలు మెట్రో స్టేషన్లను మూసివేశారని, అందువల్ల ప్రజలు సమీపంలో తెరచి ఉన్న మెట్రో స్టేషన్లలో ప్రయాణించాలని, వీలైతే నిరసన ప్రదేశానికి నడిచి వెళ్లాలని ఆయన కోరారు.

ఇంటర్నెట్ సేవలు బంద్

ఆప్, విద్యార్థి సంఘాలు జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టనున్నట్లు ముందే ప్రకటించిన నేపథ్యంలో, శుక్రవారం పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా భద్రతను కట్టుదిట్టం చేశారు. దిల్లీలోని రాజీవ్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియట్, జంతర్ మంతర్ సహా 12 స్టేషన్లలో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను మూసివేశారు. అంతేకాదు జంతర్ మంతర్ పరిసరాల్లో ఇంటర్నెట్ సేవలు కూడా నిలిపివేశారు. జనపథ్, పటేల్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియట్, బారాఖంబా, సేవ్ తీర్థ్, మండి హౌస్, లోక్ కల్యాణ్ మార్గ్, ఐఎన్ఏ, చాప్రి బజార్, రామకృష్ణ ఆశ్రమ్ మార్గ్, దిల్లీ స్టేషన్లను తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు మూసివేస్తున్నట్లు డీఎంఆర్‌సీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. అయితే రాజీవ్‌చౌక్, మండి హౌస్, దిల్లీ, సెంట్రల్ సెక్రటేరియట్ స్టేషన్లలో ఇంటర్‌ఛేంజ్ సౌకర్యం ఉందుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. ఆప్, ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ యూత్ కాంగ్రెస్ జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టాయి. అయితే ఈ నిరసనలకు ముందుగా పోలీసులు అనుమతి నిరాకరించారు. సున్నితమైన ప్రదేశాల్లో కేంద్ర సాయుధ బలగాలను మోహరించారు. రాకపోకలను నియంత్రించడానికి, అనధికారిక సమావేశాలను నిరోధించడానికి బారికేడ్లు ఏర్పాటు చేశారు.

తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు

వర్షాకాలంలో కూడా సమ్మర్‌లా ఎండలు మండుతుండగా, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తీపి కబురు అందించింది! నైరుతి రుతుపవనాల ఉపసంహరణ ఉత్తర భారతంలో కొనసాగుతున్నా, దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం వర్షాలు కురిసే పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపింది. కేరళ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక వరకు పలు ప్రాంతాల్లో అక్టోబర్ 7 వరకు వానలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ముఖ్యంగా కేరళ, మాహే ప్రాంతాల్లో అక్టోబర్ 2 నుంచి 7 వరకు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని, అక్టోబర్ 4 నుంచి 6 మధ్య కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడొచ్చని అంచనా వేసింది.

తెలుగు రాష్ట్రాల్లోనూ వర్షాలు

తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కోస్తాంధ్ర, రాయలసీమలో అక్టోబర్ 2 నుంచి వర్షాలతో పాటు బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. ఆ పరిస్థితి అక్టోబర్ 5 వరకు కొనసాగే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. తెలంగాణలోనూ అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశముందని చెప్పింది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలపై ఏర్పడుతున్న వాతావరణ పరిస్థితుల ప్రభావంతో రాబోయే రోజుల్లో వర్షాల విషయంలో మార్పులు కనిపించొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

తమిళనాడులో గాలుల వేగం

తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో కూడా వర్షాలు



కురిసే అవకాశం ఉంది. అక్టోబర్ 2న కేరళ, లక్షద్వీప్, తమిళనాడు ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. తమిళనాడుతో పాటు కోస్తాంధ్ర, రాయలసీమలోనూ వాతావరణం మారే అవకాశం ఉంది. వర్షాలతో పాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ పరిస్థితులను గమనించాలని అధికారులు సూచిస్తున్నారు.

కర్ణాటకలోనూ వానలు

కోస్తా కర్ణాటకలో అక్టోబర్ 2న విస్తారంగా వర్షాలు పడే అవకాశం ఉంది. దక్షిణ కర్ణాటకలో అక్టోబర్ 5న అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో బెంగళూరు సహా దక్షిణ కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లో వాతావరణం మారొచ్చు. మహారాష్ట్రలోని కోంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర ప్రాంతాల్లోనూ అక్టోబర్ 7 వరకు అక్కడక్కడ వర్షాలు పడే అవకాశం ఉంది.

ఈశాన్య రాష్ట్రాల్లోనూ వర్షాలు

దక్షిణాదితో పాటు ఈశాన్య రాష్ట్రాల్లోనూ వర్షాల పరిస్థితి కొనసాగనుంది. అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలో అక్టోబర్ 2 నుంచి 7 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అక్టోబర్ 2న ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడొచ్చని ఐఎండీ తెలిపింది. అరుణాచల్ ప్రదేశ్‌లో కొన్ని చోట్ల భారీ వర్షం పడే అవకాశం ఉంది. ఒడిశా, బంగాల్, సిక్కిం, అండమాన్ నికోబార్ దీవుల్లో అక్టోబర్ 2 నుంచి 7 వరకు వర్షాలు పడొచ్చు. బిహార్, జార్ఖండ్‌లో అక్టోబర్ 5 నుంచి 7 మధ్య అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఛత్తీస్‌గఢ్‌లోనూ అక్టోబర్ 2 నుంచి 7 వరకు వర్షాలు పడే అవకాశం ఉంది.

ఉత్తరాదిలో రుతుపవనాల వెనక్కి ప్రయాణం

అదే సమయంలో ఉత్తర భారతంలో నైరుతి రుతుపవనాల ఉపసంహరణ కొనసాగుతోంది. పంజాబ్, హరియాణా, రాజస్థాన్, ఉత్తర్?ప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్‌లోని మరిన్ని ప్రాంతాల నుంచి రుతుపవనాలు త్వరలో వెనక్కి వెళ్లే అవకాశం ఉంది. జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోనూ రుతుపవనాల ప్రభావం తగ్గుతోంది. అలా ఉత్తర భారతంలో వానలు తగ్గి వాతావరణం పొడిగా మారుతున్నా, దక్షిణ భారతంలో మాత్రం అక్టోబర్ మొదటి వారం వరకు వర్షాల ప్రభావం కొనసాగే పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాబోయే రోజుల్లో వాతావరణ మార్పులను గమనించాల్సి ఉంటుంది.

జాతిపితకు ఘన నివాళి

జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా కార్యక్రమాలు జరిగాయి. దిల్లీలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు ప్రముఖులు గాంధీ, శాస్త్రికి నివాళులర్పించారు. ఉదయం రాజ్‌ఘాట్‌కు చేరుకున్న వారు గాంధీజీ స్మారకం వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం విజయ్‌ఘాట్‌ను సందర్శించి లాల్‌బహదూర్ శాస్త్రికి నివాళులర్పించారు. రాజ్‌ఘాట్‌లో నిర్వహించిన సర్వధర్మ ప్రార్థనలోనూ ప్రముఖులు పాల్గొన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరణ్‌జిత్ సింగ్ సంధు, కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్ తదితరులు మహాత్మా గాంధీకి పుష్పాంజలి ఘటించారు. దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

శాంతి, అహింస మరింత అవసరం

గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము 'ఎక్స్' వేదికగా సందేశాన్ని పంచుకున్నారు. మహాత్మా గాంధీ జీవితం, ఆదర్శాలకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో గౌరవం ఉందన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో యుద్ధాలు, సంఘర్షణలు కొనసాగుతున్న నేపథ్యంలో గాంధీ శాంతి, అహింస సందేశానికి మరింత ప్రాధాన్యం ఏర్పడిందని పేర్కొన్నారు. దేశ ప్రజల తరఫున గాంధీకి గౌరవపూర్వక నివాళులు అర్పిస్తున్నట్లు రాష్ట్రపతి తెలిపారు. సహానుభూతి, సమ్మిళిత విధానాలకు ప్రాధాన్యతనిస్తూ 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యం దిశగా దేశం ముందుకు సాగుతోందన్నారు. ఈ లక్ష్యం అందరి సంక్షేమాన్ని కోరుకునే గాంధీ 'సర్వోదయ' స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని చెప్పారు. నైతిక ప్రవర్తన, క్రియాశీల భాగస్వామ్యంతో శక్తివంతమైన, అభివృద్ధి చెందిన, ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి నిబద్ధతను పునరుద్ఘాటించాలని పిలుపునిచ్చారు.

బాపూజీ జీవితం మార్గదర్శకం

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ కూడా గాంధీకి నివాళులర్పించారు. మహాత్మా గాంధీ జీవితం, సందేశం శాంతి, కరుణ, నిస్వార్థం, సేవాభావాలకు శాశ్వత దిక్సూచిగా నిలుస్తాయని పేర్కొన్నారు. గాంధీ ఆశించిన విలువలకు కట్టుబడి, న్యాయబద్ధమైన, సామరస్యపూర్వకమైన, సమ్మిళిత సమాజ నిర్మాణానికి అంకితం కావాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ గాంధీకి నివాళులర్పిస్తూ 'ఎక్స్'లో సందేశం పంచుకున్నారు. బాపూజీ జీవితం మొత్తం సత్యం, అహింస, కరుణ, సేవలకు మార్గదర్శిగా నిలిచిందన్నారు. ఆయన సందేశాలు ప్రతి యుగంలో మానవాళికి మార్గనిర్దేశం చేస్తూనే ఉంటాయని పేర్కొన్నారు. గాంధీ కాలాతీత సందేశం మనల్ని ఉత్తమ సమాజం, సమైక్య భారత్ వైపు నడిపిస్తూనే ఉండాలని అన్నారు. గాంధీ ఆలోచనలు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ప్రేరేపించాయని ప్రధాని పేర్కొన్నారు. మానవాళితో పాటు గాంధీ ఆలోచనల ప్రవాహం కొనసాగుతున్నంత కాలం అవి ఎప్పటికీ ప్రాసంగికంగానే ఉంటాయని అన్నారు. గాంధీజీ స్వదేశీ, ఖాదీకి ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తుచేస్తూ అక్టోబర్ 2న కనీసం ఒక ఖాదీ ఉత్పత్తిని కొనుగోలు చేసి 'ఇది స్వదేశీ' అని గర్వంగా చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

శాస్త్రి సేవలను గుర్తుచేసుకున్న ప్రధాని

లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ప్రధాని మోదీ ఆయనకు నివాళులర్పించారు. శాస్త్రి నిరాడంబరత, దేశం పట్ల అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. మరో వీడియో సందేశంలో శాస్త్రి ఇచ్చిన 'జై జవాన్, జై కిసాన్' నినాదాన్ని గుర్తుచేశారు. దేశ సైనికులు, రైతులకు ఆయన అందించిన స్ఫూర్తిని ప్రస్తావించారు. వినయపూర్వకమైన వ్యక్తిత్వం కలిగినప్పటికీ శాస్త్రి దృఢమైన నాయకుడని ప్రధాని పేర్కొన్నారు. దేశం పట్ల ఆయనకున్న నిస్వార్థ భక్తి, ప్రధాన మంత్రిగా తన స్వల్ప పదవీకాలంలో దేశానికి సేవలందించి చేందుకు దోహదపడిందన్నారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ విజయ్‌ఘాట్‌కు వెళ్లి శాస్త్రికి నివాళులర్పించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా గాంధీజీకి నివాళులర్పించారు. సత్యం, అహింస, సామరస్యం, న్యాయం అనే గాంధీజీ సూత్రాలపై నిలబడటమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలు

గాంధీ జయంతిని పురస్కరించుకుని దిల్లీలోని కర్తవ్య భవన్-1 సమీపంలో నిర్వహించిన శ్రమదాన్ కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా పాల్గొన్నారు. పరిసరాలను స్వయంగా పరిశుభ్రం చేశారు. గురుగ్రామ్‌లో హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ 'స్వచ్ఛ భారత్ అభియాన్'లో పాల్గొని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. విజయవాడలో 'స్వచ్ఛతా హి సేవా'లో భాగంగా 'స్వచ్ఛథాన్ 2026' నిర్వహించారు. ఒడిశాలోని పూరీలో పద్మశ్రీ సుదర్శన్ పట్నాయక్ శాండ్ ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు గాంధీ జయంతిని పురస్కరించుకుని ఇసుక యానిమేషన్ రూపొందించారు. ఈ కళాకృతిని సిద్ధం చేయడానికి సుమారు 30 నిమిషాలు పట్టిందని విద్యార్థులు తెలిపారు. జైపూర్‌లో రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ గాంధీజీ, శాస్త్రికి నివాళులర్పించారు. మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ 1869 అక్టోబర్ 2న గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో జన్మించారు. ఆయన జయంతిని భారత్‌లో గాంధీ జయంతిగా జరుపుకొంటారు. ఐక్యరాజ్యసమితి ఈ రోజును 'అంతర్జాతీయ అహింసా దినోత్సవం'గా గుర్తించింది. లాల్‌బహదూర్ శాస్త్రి 1904 అక్టోబర్ 2న ఉత్తర్‌ప్రదేశ్‌లోని మొఘల్‌సరాయ్‌లో జన్మించారు. 1964 నుంచి 1966 వరకు భారత ప్రధానమంత్రిగా సేవలందించారు.

ప్రపంచానికి భారత ఆధ్యాత్మిక జ్ఞానం పరిష్కారం చూపుతుంది: మోహన్ భగవత్



భారతదేశంలో ధర్మం, దేశం వేర్వేరు కావని, ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లకు భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానమే పరిష్కారం చూపగలదని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సర్ సంఘచాలక్ మోహన్ భగవత్ పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన అఖిల భారత విహార్ సేవా గ్రూప్ 14వ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా భగవత్ మాట్లాడుతూ, "మన దేశం, ధర్మం పరస్పర భిన్నమైనవి కావు. దేశానికి ధర్మమే ప్రాణాధారం, ధర్మమే దేశాన్ని సుస్థిరపరుస్తుంది. ఈ రెండూ ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్నాయి" అని స్పష్టం చేశారు. నేడు ప్రపంచం అభివృద్ధి-పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత స్వేచ్ఛ-కుటుంబ వ్యవస్థ, మత విశ్వాసం-సంఘర్షణ వంటి అనేక వైరుధ్యాలతో సతమతమవుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "ప్రపంచం ప్రస్తుతం అస్తవ్యస్తంగా ఉంది. ఏ ఆనందమూ పరిపూర్ణంగా లభించడం లేదు. ఎక్కడా సమతుల్యత కనిపించడం లేదు, అతివాదం పెచ్చరిల్లుతోంది" అని ఆయన విశ్లేషించారు. ఇలాంటి సంక్లిష్ట పరిస్థితులకు పరిష్కారం కోసం ప్రపంచం భారతదేశం వైపు ఆశగా చూస్తోందని భగవత్ అన్నారు. "ఈ సమస్యల నుంచి గట్టెక్కించే మార్గం భారత్ నుంచే వస్తుందని ప్రపంచ దేశాలకు తెలుసు" అని ఆయన వ్యాఖ్యానించారు. వేదాలు, ఉపనిషత్తులు, రామాయణం భారతాలు, భగవద్గీతతో పాటు జైన ఆగమాలు, త్రిపిటకాలు, గురు గ్రంథ్ సాహిబ్ వంటి అత్యున్నత జ్ఞాన సంపద మన దేశానికి ఉందని గుర్తుచేశారు. ఈ జ్ఞానాన్ని పుణికిపుచ్చుకున్న వారిని, వారి సంప్రదాయాలను కాపాడటం కేవలం ఒక మతపరమైన బాధ్యత మాత్రమే కాదని, అది సమస్త మానవాళికి చేసే సేవ అని కొనియాడారు. "మీరు కేవలం ఒకరి ప్రాణాన్ని కాపాడటం లేదు, మొత్తం మానవజాతి సురక్షిత భవిష్యత్తును రక్షిస్తున్నారు" అని భగవత్ ఉద్ఘాటించారు.

గాంధీకి వ్యతిరేకంగా ఉన్న గాడ్సే భావజాలాన్ని తిప్పికొట్టాలి

-మొదటిపేజీ తరువాయి

చేశారు. గాడ్సే భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను వక్రీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ ఐక్యంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. సత్యం, అహింస, శాంతి మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేలా చేసిన గాంధీజీ ఆశయాలు సదా స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గాంధీజీ చూపిన మార్గంలోనే తమ ప్రభుత్వం పయనిస్తోందని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా విద్యార్థులందరికీ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించాలనే ఉద్దేశంతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల'ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వివక్షకు తావులేని సమసమాజ నిర్మాణమే ప్రజా పాలన అంతిమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా అల్పాహార పథకం

-మొదటిపేజీ తరువాయి

ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధి సత్య గౌర చంద్రదాస్ స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.

'అనంత్ అంబానీ రాష్ట్ర ముద్దుబిడ్డ

-మొదటిపేజీ తరువాయి

గురయ్యారు. తనను ఆంధ్రప్రదేశ్ బిడ్డగా భావించాలని, రాష్ట్ర అభివృద్ధికి తాను ఏం చేయాలో మార్గనిర్దేశం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. ఆయన ప్రసంగానికి సభికుల నుంచి విశేష స్పందన లభించింది. అనంత్ ప్రసంగం ముగియగానే కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఆయనను అభినందించారు.అనంతరం ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, అనంత్ అంబానీ మాటలపై స్పందించారు. "అనంత్ అంబానీని మన రాష్ట్ర ముద్దుబిడ్డగా భావిస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధిలో రిలయన్స్ సంస్థ మరింతగా భాగస్వామి కావాలి" అని వేదికపై నుంచి ప్రకటించారు.మదనపల్లెలో ఏర్పాటు చేయనున్న గ్లోబల్ హార్టికల్చర్ హబ్ (+ఽఽ), ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ (xూూ)కు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, అనంత్ అంబానీ, మంత్రి నారా లోకేశ్ కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సుమారు రూ.లక్ష కోట్ల అంచనా వ్యయంతో ఈ హబ్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఇందులో రూ.40 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, మరో రూ.60 వేల కోట్లు ప్రైవేటు పెట్టుబడుల ద్వారా సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో ఉద్యాన రంగం అభివృద్ధి, రైతుల ఆదాయం పెంపు, ఆధునిక సాగు విధానాలు, ఎగుమతుల ప్రోత్సాహానికి బాటలు పడతాయని ప్రభుత్వం వివరించింది. కార్యక్రమం అనంతరం ముఖ్య నేతలు మొక్కలు నాటారు. ఉద్యాన రంగానికి సంబంధించి ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉండదు

తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ప్రజలకు నిరంతరాయంగా సరఫరా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా ఇచ్చారు. కరెంట్ కష్టాలు తలెత్తకుండా ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.శుక్రవారం గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం, నల్గొండలోని తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఇతర రాష్ట్రాల నుంచి 19,000 మెగావాట్లకు పైగా విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో సుమారు ఐదు గంటల పాటు విద్యుత్, కరవు పరిస్థితులపైనే కూలంకషంగా చర్చించినట్లు తెలిపారు. గతంలో తాను సబ్‌స్టేషన్లలోని లాగ్‌బుక్‌లను తనిఖీ చేసినప్పుడు, కొందరు ఆపరేటర్లు విద్యుత్ సరఫరాలో జరుగుతున్న వ్యత్యాసాలను అంగీకరించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. సింగరేణి బొగ్గు లింకేజీ, నైనీ బ్లాక్ సమస్యలను సత్వరమే పరిష్కరించి, బొగ్గు సరఫరాను పునరుద్ధరించేలా ప్రత్యేక దృష్టి సారించమన్నారు.నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి ద్వారా నియోజకవర్గానికి 5,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొనడంపై ప్రతిపక్షాలు రాజకీయానందం వ్యక్తం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధిస్తారని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

రాయలసీమ రైతుల తల రాతలు మారబోతున్నాయి: పవన్ కల్యాణ్

రాయలసీమను ప్రపంచ స్థాయి ఉద్యాన కేంద్రంగా (గ్లోబల్ హార్టికల్చర్ హబ్) తీర్చిదిద్దే ప్రాజెక్టుకు శుక్రవారం అంకురార్పణ జరిగింది. మదనపల్లెలో 'రాయలసీమ రైజింగ్' పేరుతో చేపట్టిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... రూ. లక్ష కోట్ల పెట్టుబడితో చేపడుతున్న ఈ ప్రాజెక్టుతో రాయలసీమ రైతుల తలరాతలు మారబోతున్నాయని, ఇది ఒక చరిత్రాత్మక ఘట్టమని అన్నారు. కష్టపడి పనిచేసే సీమ రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి, సాంకేతికతను అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారని కొనియాడారు. హార్టికల్చర్ హబ్‌తో పాటు, అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేయనున్న ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు కూడా పునాదిరాయి వేశామన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సీమలోని కరవు పీడిత ప్రాంతాల్లో ఉద్యాన పంటల సాగును గణనీయంగా పెంచుతామని, సూక్ష్మ సేద్యం ద్వారా నీటి సంరక్షణకు పెద్దపీట వేస్తామని పవన్ తెలిపారు. రైతులు పండించే నాణ్యమైన పంటలకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ మెగా ప్రాజెక్టులతో రాయలసీమ జిల్లాల్లోని లక్షలాది మంది రైతులకు స్థిరమైన ఆర్థిక భద్రత లభిస్తుందని... ఈ ప్రాజెక్టు దేశ వ్యవసాయ రంగంలోనే ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలంగాణలో భారీగా పెరిగిన ఆటో ఛార్జీలు..

తెలంగాణలో సామాన్యులపై మరో భారం పడింది. రాష్ట్రవ్యాప్తంగా ఆటో రిక్షా ఛార్జీలను పెంచుతూ రవాణా శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు 12 ఏళ్ల విరామం తర్వాత ఈ ఛార్జీలను సవరించడం గమనార్హం. నూతన ఛార్జీల ప్రకారం, కనీస ఛార్జీని (తొలి 1.6 కిలోమీటర్లకు) రూ.30గా నిర్ణయించారు. ఆ తర్వాత ప్రయాణించే ప్రతి అదనపు కిలోమీటరుకు రూ.14 చొప్పున వసూలు చేయనున్నారు.ఈ ఉత్తర్వుల ప్రకారం, రాత్రి సమయ ఛార్జీలను కూడా సవరించారు. రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల మధ్య సాధారణ ఛార్జీపై ఒకటిన్నర రెట్లు అధికంగా వసూలు చేస్తారు. ప్రయాణికుల కోసం వేచి ఉండే సమయానికి (వెయిటింగ్ ఛార్జీలు) నిమిషానికి 75 పైసలుగా ఖరారు చేశారు. ప్రస్తుతం ఉన్న డిజిటల్ మీటర్లను కొత్త ఛార్జీలకు అనుగుణంగా మార్చుకునేందుకు ఆటో డ్రైవర్లకు మూడు నెలల గడువు ఇచ్చారు. ఈలోగా పాత, కొత్త ఛార్జీల వివరాలతో కూడిన టారిఫ్ కార్డులను ఆటోల్లో తప్పనిసరిగా ప్రదర్శించాలని ప్రభుత్వం ఆదేశించింది.చివరిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో 2014 ఫిబ్రవరిలో ఆటో ఛార్జీలను సవరించారు. వాహనాల కొనుగోలు వ్యయం, ఇంధన ధరలు, నిర్వహణ ఖర్చులు, బీమా, డ్రైవర్ల జీవన వ్యయం పెరిగిన నేపథ్యంలో ఛార్జీలు పెంపును సిఫారసు చేస్తూ ప్రభుత్వ నియమించిన కమిటీ నివేదిక సమర్పించింది. ఈ సిఫారసుల మేరకే ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మెట్రో, టీజీఎస్ఆర్టీసీ బస్సుల కోసం కామన్ పాస్‌ను ప్రారంభించిన రోజే ఈ ఛార్జీల పెంపు ఉత్తర్వులు వెలువడటం గమనార్హం.

నాటి యువగళం హామీ..

నేడు గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా సాకారం!

- యువగళం' పాదయాత్ర హామీని నెరవేర్చిన కూటమి ప్రభుత్వం
- రాయలసీమలో రూ. లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం
- మదనపల్లె వేదికగా ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ప్రారంభించిన సర్కార్
- 'సీడ్ టు షిప్‌మెంట్' విధానంలో ఉద్యాన రైతులకు పూర్తిస్థాయి చేయూత
- ప్రపంచానికే 'ఫ్రూట్ బౌల్'గా ఏపీని తీర్చిదిద్దడమే లక్ష్యం



-మొదటిపేజీ తరువాయి

యువగళం' పాదయాత్ర సందర్భంగా నారా లోకేశ్ రాయలసీమ రైతాంగానికి ఇచ్చిన కీలక హామీ కార్యరూపం దాల్చింది. రూ.1 లక్ష కోట్ల భారీ ప్రణాళికతో రాయలసీమతో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లాను ప్రపంచ స్థాయి ఉద్యాన కేంద్రంగా మార్చే 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' (జీహెచ్‌హెచ్)కు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మదనపల్లె వేదికగా ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే కాక, ప్రపంచానికే 'ఫ్రూట్ బౌల్'గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

రూ. లక్ష కోట్లతో సమగ్ర ప్రణాళిక

గ్లోబల్ హార్టికల్చర్ హబ్ అభివృద్ధి కోసం రాబోయే మూడేళ్లలో ప్రభుత్వం రూ.40,352 కోట్లు ఖర్చు చేయనుంది. దీనికి అదనంగా, ప్రైవేట్ రంగం నుంచి మరో రూ.60,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించారు. 'సీడ్ టు షిప్‌మెంట్' విధానంలో విత్తనం వేసిన దగ్గర నుంచి పంటను ఎగుమతి చేసే వరకు ప్రతి దశలోనూ ఉద్యాన రైతులకు అండగా నిలవడమే ఈ హబ్ ముఖ్య ఉద్దేశం. ఇందులో భాగంగా సాగునీటి ప్రాజెక్టులు, డ్రిప్ ఇరిగేషన్, రహదారుల నిర్మాణం, కోల్డ్ స్టోరేజీలు, లాజిస్టిక్స్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివిధ శాఖలతో సమీక్షలు జరపడంతో పాటు, కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరిపి ఈ ప్రాజెక్టుకు నిధులు సమకూర్చేలా ఒప్పించారు.

పాదయాత్రలో చూసి.. మిషన్ రాయలసీమగా మార్చి..

గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేశ్ 'యువగళం' పేరుతో చరిత్రాత్మక పాదయాత్ర చేపట్టారు. రాయలసీమలో 124 రోజుల పాటు 1,587 కిలోమీటర్లు నడిచి, 44 నియోజకవర్గాల్లో పర్యటించారు. ఆ సమయంలో లక్షలాది మంది రైతులను నేరుగా కలిసి వారి కష్టాలను ప్రత్యక్షంగా చూశారు. వారి ఇబ్బందులు చూసి చలించిపోయిన లోకేశ్.. 2023 జూన్ 7న కడపలో 'మిషన్ రాయలసీమ'ను ప్రకటించారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరందిస్తామని భరోసా ఇచ్చారు. 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ, ఫుడ్ ప్రాసెసింగ్, పల్పింగ్ యూనిట్ల ఏర్పాటు వంటి హామీలను ఆనాడు ఇచ్చారు.

కరవు సీమ నుంచి ఫలాల సీమగా..

ఒకప్పుడు కరవుకు చిరునామాగా ఉన్న రాయలసీమ, ఈ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ద్వారా దేశంలోనే అగ్రగామి ఉద్యాన ప్రాంతంగా మారనుంది. మామిడి, అరటి, టమాటా, దానిమ్మ, బొప్పాయి, స్వీట్ ఆరెంజ్ వంటి సంప్రదాయ పంటలతో పాటు ఖర్జూరం, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో, ఆపిల్ బెర్రీస్ వంటి అధిక విలువ కలిగిన కొత్త రకం పంటల సాగుకు ప్రోత్సాహం లభించనుంది. ఈ బృహత్తర ప్రాజెక్టు రైతుల ఆదాయాన్ని పెంచడం, గ్రామీణ యువతకు ఉపాధి కల్పించడంతో పాటు 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషించనుంది.

చిల్లకూరులో స్మార్ట్ శ్రామిక్ మిషన్ అవగాహన కార్యక్రమం



సత్య వెలుగు న్యూస్, పెళ్లకూరు, అక్టోబర్ 2

గ్రామీణ ప్రాంతాల్లోని శ్రామికులు, వివిధ వృత్తిదారులు, యువతకు ప్రభుత్వ పథకాలు, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్య, సామాజిక భద్రతా సేవలపై అవగాహన కల్పించే లక్ష్యంతో స్మార్ట్ శ్రామిక్ మిషన్ ఆధ్వర్యంలో పెళ్లకూరు మండలం చిల్లకూరు గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మిషన్ కోఆర్డినేటర్ పి. విజయలక్ష్మి ఆదేశాల మేరకు, ఎూవీ మేనేజింగ్ డైరెక్టర్ డా. సూర్య నాగేంద్ర, మిషన్ డైరెక్టర్ జి. శ్రీనివాసులు మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిల్లకూరు మాజీ సర్పంచ్ పి. హరిబాబు రెడ్డి, దామోదర్ రెడ్డి, గిరి రెడ్డి, డీవీఎంసీ సుజిత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్మార్ట్ శ్రామిక్ మిషన్ ద్వారా కార్మికులకు అందించే వివిధ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఆరోగ్య--బీమా సేవలు, డిజిటల్ సేవలపై అవగాహన కల్పించారు.గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి శ్రామికుడు, వృత్తిదారుడు స్మార్ట్ శ్రామిక్ మిషన్ అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్య అతిథులు సూచించారు. కార్మికుల ఆర్థిక అభివృద్ధి, ఆరోగ్య భద్రత, సామాజిక భద్రతతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే దిశగా SSM చేపడుతున్న కార్యక్రమాలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో SSM బృందం సభ్యులు, స్థానిక కార్మికులు, యువత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చారాల పంచాయతీలో ఉరేసుకుని అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

చౌడేపల్లి, సత్య వెలుగు న్యూస్ అక్టోబర్ 2 :

చౌడేపల్లి మండలంలోని చారాల పంచాయతీ పరిధిలో ఓ వ్యక్తి ఉరేసుకుని అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది.చారాల పంచాయతీ పరిధిలోని కురపల్లికి చెందిన అలీ ఖాన్ (42) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రాత్రి పెళ్లి కార్యక్రమానికి దాచేపల్లికి వెళ్లి అనంతరం ఇంటికి తిరిగి వచ్చినట్లు సమాచారం. శుక్రవారం ఉదయం గ్రామ సమీపంలోని చింత చెట్టుకు ఉరేసుకున్న స్థితిలో అలీ ఖాన్ కనిపించాడు. స్థానికులు విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, అలీ ఖాన్ మృతికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు సమాచారం. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికానున్నాయి.

బతుకమ్మ చీరల పంపిణీ

సత్య వెలుగు న్యూస్ అక్టోబర్ 2 కరీంనగర్ :

బతుకమ్మ పండుగ సందర్భంగా సీతారాంపూర్ 23వ డివిజన్ బృందావన్ కాలనీలో పేద మహిళలకు కార్పొరేటర్ గుమ్మడి రాజ్ కుమార్ చీరలను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం కొనసాగిస్తున్న సంప్రదాయంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలను తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రజల సంతోషంలో భాగస్వామి కావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు అండగా నిలిచి సేవ చేయడమే తన లక్ష్యమని తెలిపారు. మహిళలందరూ బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన సీరియల్ నటులు..

తెలంగాణలో బీజేపీలో పలువురు టెలివిజన్ సీరియల్ కళాకారులు చేరారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో టీవీ నటి వేములపల్లి స్వర్ణలతతో పాటు మరికొందరు సీరియల్ నటులు కాషాయ కండువా కప్పుకున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ... అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆ రెండు పార్టీలు ఒకరిపై ఒకరు అక్రమ సంపాదన ఆరోపణలు చేసుకోవడంలోనే మునిగిపోయాయని, సామాన్యుడు ఏం సంపాదించాడని ఎప్పుడైనా పట్టించుకున్నాయా అని ప్రశ్నించారు. వంద రోజుల్లో బీఆర్ఎస్ అవినీతిని బయటపెడతామని చెప్పిన కాంగ్రెస్, వెయ్యి రోజులు గడిచినా ఒక్కరినీ జైలుకు పంపలేకపోయిందని ఆయన ఎద్దేవా చేశారు.అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయని రాంచందర్ రావు ఆరోపించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ప్రీమియం చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని, తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులను అరెస్ట్ చేయించిందని మండిపడ్డారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థులు, ఉపాధ్యాయులు, రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఖరితో ప్రజలు విసిగిపోయారని, రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వినోద రంగంలోని ప్రముఖులను చేర్చుకోవడం ద్వారా పార్టీ బలోపేతానికి బీజేపీ చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ చేరికలు జరిగాయి.

కేసీఆర్ కు ఇక రిటైర్మెంటేనా?

సీఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ నాయకుల భూదోపిడి ఆధారాలు చూపించలేదన్నదే బిఆర్ఎస్ నాయకుల బాదట

ముందున్నది మొసళ్ల పండగ

బిఆర్ఎస్ నాయకులకు ఎందుకంత తొందర

సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ : సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ భారీ సక్సెస్ కావడంతో బిఆర్ఎస్ నాయకులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక ముఖరంపురలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రాబోయే రోజుల్లో సిరిసిల్లను కాంగ్రెస్ గెలుచుకోవడం ఖాయం ఇక్కడి నుండి మంత్రి పదవి ఇస్తామని ప్రకటిస్తే బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ ను ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించారని మొత్తం మీద భవిష్యత్తులో బిఆర్ఎస్ గెలిచే అవకాశం లేకున్నా ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకులంతా కలిసి కేసీఆర్ ఇక రటైర్మెంటే అని చెప్పకనే చెప్పారని నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు.కేసీఆర్ అందుకే ఫాంహౌస్ లో నుండి బయటకు రావడం లేదని అన్నారు.ఒకవైపు బీఆర్ఎస్ నాయకుల భూదోపిడి పై విచారణ జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల మీటింగులో ఆధారాలు చూపించలేదని బిఆర్ఎస్ నాయకులు బాద పడుతున్నారని అన్నీ ఆధారాలు ప్రజల ముందు ఉంచుతారని ముందున్నది మొసళ్ల పండుగ బిఆర్ఎస్ నాయకులకు ఎందుకంత తొందర అని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.ఈ విలేఖరుల సమావేశంలో జీడి రమేష్,ఎండి చాంద్,ముక్క భాస్కర్,మహమ్మద్ భారీ,కుర్ర పోచయ్య,షబానా మహమ్మద్,అస్తపురం రమేష్, బషీర్,సాయిరాం,మాసుం ఖాన్,హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముడి ఆశయాలను ఆచరించడమే ఘన నివాళి

కూకట్‌పల్లి : మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని కేపీహెచ్‌బీ రోడ్ నంబర్?1లో గాంధీజీ విగ్రహానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన కీలక పాత్రను అధికారులు గుర్తుచేసుకున్నారు. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, సామాజిక సమానత్వం వంటి గాంధీజీ ఆశయాలను ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజా సేవలో నిజాయితీ, బాధ్యతాయుతమైన విధానాలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు.అనంతరం కూకట్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్, డిప్యూటీ డైరెక్టర్ (యూబీడీ), మేనేజర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది గాంధీజీకి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

బిజినెస్

విద్యుత్ వాహన విక్రయాల్లో మహీంద్రా కీలక మైలురాయి.. అమ్మకాలు లక్ష దాటేశాయ్!



ఎలక్ట్రిక్ వాహనాల విభాగంలో మహీంద్రా అండ్ మహీంద్రా కీలక మైలురాయిని అందుకుంది. కంపెనీ బోర్న్ ఎలక్ట్రిక్ (బీఈ) శ్రేణి ఎస్‌యూవీల అమ్మకాలు లక్ష యూనిట్లు దాటాయి. కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా ఈ విషయాన్ని 'ఎక్స్'లో వెల్లడించారు. మొదటి ఈవీ ఎస్‌యూవీలైన బీఈ 6, ఎక్స్‌ఈవీ 9ఈ బుకింగ్స్‌ను 2025 ఫిబ్రవరిలో ప్రారంభించిన తర్వాత రెండేళ్లు కూడా పూర్తికాకముందే ఈ స్థాయికి చేరడం విశేషం. బుకింగ్స్ తొలిరోజే మహీంద్రాకు 30,179 రిజర్వేషన్లు వచ్చాయి. వీటిన్నంటి ఎక్స్‌షోరూమ్ విలువ రూ.8,472 కోట్లుగా ఉంది. ఇందులో ఎక్స్‌ఈవీ 9ఈ వాటా 56 శాతం. అలాగే 73 శాతం మంది కస్టమర్లు టాప్ వేరియంట్ ప్యాక్ త్రీని ఎంచుకున్నారు. 2025 మార్చి 20న కస్టమర్ డెలివరీలు ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 9 నాటికి 3,000కుపైగా వాహనాలను అందించారు. నవంబర్ 2025 నాటికి బీఈ 6, ఎక్స్‌ఈవీ 9ఈ ఎస్‌యూవీలు 30 వేలకుపైగా భారత రోడ్లపైకి వచ్చాయి. అదే సమయంలో మరింత అందుబాటు ధరలో ఎక్స్‌ఈవీ 9ఎస్‌ను తీసుకొచ్చారు. దీని డెలివరీలు 2026 జనవరిలో ప్రారంభమయ్యాయి. 2026 ఏప్రిల్ చివరి నాటికి బీఈ 6, ఎక్స్‌ఈవీ 9ఈ, ఎక్స్‌ఈవీ 9ఎస్ కలిపి 65,615 యూనిట్ల అమ్మకాలు నమోదయ్యాయి. ఇందులో ఎక్స్‌ఈవీ 9ఈ 34,369 యూనిట్లతో ముందుంది. బీఈ 6 20,108 యూనిట్లు, ఎక్స్‌ఈవీ 9ఎస్ 11,138 యూనిట్ల అమ్మకాలు సాధించాయి. ఆ తర్వాత కూడా ఎలక్ట్రిక్ ఎస్‌యూవీలకు డిమాండ్ కొనసాగింది. 2026 ఆగస్టులో ఎక్స్‌ఈవీ 9ఎస్ విక్రయాలు 4,508 యూనిట్లకు చేరాయి. ఈవీ అమ్మకాల జోరుతో మహీంద్రా మొత్తం ఎస్‌యూవీ విక్రయాలు కూడా పెరిగాయి. 2026 సెప్టెంబర్‌లో కంపెనీ మొత్తం ఆటో అమ్మకాలు 1,14,874 యూనిట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 15 శాతం వృద్ధి నమోదైంది. దేశీయ ఎస్‌యూవీ అమ్మకాలు 64,092 యూనిట్లకు చేరి 14 శాతం పెరిగాయి. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో ప్యాసింజర్ వాహనాల విక్రయాలు 1,83,397 యూనిట్లకు చేరి 26 శాతం వృద్ధి సాధించాయి.

తయారీ రంగం పరుగులు..

7 నెలల గరిష్టానికి పీఎంఐ

కొత్త ఆర్డర్లు రావడం దేశీయంగా సెప్టెంబర్‌లో తయారీ రంగంలో ఉత్సాహం నింపింది. దీంతో పరిశ్రమ వృద్ధి ఏడు నెలల గరిష్టానికి ఎగిసింది. ఇందుకు సంబంధించిన హెచ్‌ఎస్‌బీసీ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) 55.1కి చేరింది. ఆగస్టులో ఇది 52.8గా నమోదైంది. పీఎంఐ పరిభాషలో ఇండెక్స్ 50కి ఎగువన ఉంటే వృద్ధిని, దిగువన ఉంటే క్షీణతను సూచిస్తుంది. దేశీయంగా వినియోగానికి, ఎగుమతులకు డిమాండ్ పటిష్టంగా ఉండటం తయారీ రంగానికి బూస్ట్‌గా పని చేసింది. వ్యాపారాలపై ఆశాభావం నాలుగు నెలల గరిష్టానికి ఎగిసింది. ఆర్డర్లు, ఉత్పత్తి పెరగడంతో ఫ్యాక్టరీల్లో నియామకాలు కూడా జోరందుకున్నాయని హెచ్‌ఎస్‌బీసీ చీఫ్ ఇండియా ఎకానమిస్ట్ ప్రాంజల్ భండారీ తెలిపారు. ముడి వస్తువులు, విక్రయాల రేట్లు గణనీయంగా పెరిగినప్పటికీ గత చరిత్రతో పోలిస్తే ధరల పెరుగుదల నామమాత్రంగానే ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. అమ్మకాలు పెరుగుతాయనే అంచనాలతో కంపెనీలు ముడి వస్తువులను గణనీయంగా కొనుక్కుని, నిల్వలు పెంచుకున్నట్లు వివరించారు. ఎల్రక్టానిక్స్, ఫార్మా, టెక్స్‌టైల్స్ మొదలైన వాటికి నెలకొన్న డిమాండ్‌తో మొత్తం అమ్మకాలు ఫిబ్రవరి తర్వాత అత్యధిక స్థాయిలో భారీగా వృద్ధి నమోదు చేశాయి. బ్రెజిల్, యూరప్, యూఏఈ, అమెరికాలోని క్లయింట్ల నుంచి ఎగుమతుల ఆర్డర్లు కూడా పెరిగాయి.

మన స్టాక్ మార్కెట్‌తో 'బాండ్' బ్యాటింగ్..!



పశ్చిమాసియా ఉద్రిక్తతలు.. క్రూడాయిల్ ధరలు.. గత కొంతకాలంగా దేశీయ స్టాక్ మార్కెట్‌లను కుదిపేస్తున్న అంశాలు. ఈ జాబితాలోకి కొత్తగా మరో అంశం చేరింది. అదే బాండ్ ఈల్డ్స్ అమెరికాలో బాండ్లపై పెరిగిన ప్రతిఫలాలు మన మార్కెట్లను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఇంతకీ అమెరికాలో బాండ్ రాబడులు ఎందుకు పెరుగుతున్నాయ్? మనపై ప్రభావం ఎందుకు పడుతోంది? ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి పశ్చిమాసియా ఉద్రిక్తతలు, చమురు ధరల రూపంలో మన స్టాక్ మార్కెట్ సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఇటీవల కాలంలో మాత్రం అమెరికాలో బాండ్లపై ప్రతిఫలాలు మరింత ఒత్తిడి పెంచుతున్నాయి. ఈ ప్రభావంతో గడిచిన ఎనిమిది వారాల్లో సెన్సెక్స్ 6,590 పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 2,149 పాయింట్లు క్షీణించింది. దాదాపు రూ.26 లక్షల కోట్ల మదుపర్ల సంపద (బీఎస్‌ఈ మార్కెట్ క్యాపిటలైజేషన్) ఆవిరైంది. అమెరికాలో 10 ఏళ్ల ట్రెజరీ బాండ్లపై రాబడులు 2007 తర్వాత తొలిసారి 5.31 శాతానికి చేరడం, 30 ఏళ్ల బాండ్లపై రాబడులు 5.65 శాతానికి పెరగడం (2002 తర్వాత గరిష్ఠ స్థాయి) ఇందుకు నేపథ్యం.

ఎందుకు పెరుగుతున్నాయి?

ప్రభుత్వాలు పెద్ద మొత్తంలో నిధులను సేకరించడానికి బాండ్లను జారీ చేస్తాయి. సులభంగా చెప్పాలంటే, బాండ్ అనేది ఒక హామీ పత్రం. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోకుండా, నేరుగా ప్రజల నుంచి, పెట్టుబడిదారుల నుంచి అప్పు తీసుకోవడానికి ఈ పద్ధతిని ఉపయోగిస్తారు. అమెరికా ప్రభుత్వం కూడా వివిధ కాల వ్యవధులతో బాండ్లను జారీ చేస్తుంటుంది. వీటిని యూఎస్ ట్రెజరీ బాండ్లు అంటారు. వీటిపై వచ్చే రాబడులను ఈల్డ్స్‌గా వ్యవహరిస్తారు. అయితే, అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను పెంచుతుందన్న అంచనాలు ఉన్నాయి. పెరుగుతోన్న చమురు ధరల కారణంగా ద్రవ్యోల్బణం పెరగడమే కాకుండా.. దీర్ఘకాలం పాటు గరిష్ఠ స్థాయి వద్ద కొనసాగించొచ్చన్న అంచనాలు బలంగా ఉండటంతో బాండ్ ఈల్డ్స్ పెరుగుతున్నాయి. దీనికితోడు అమెరికా ప్రభుత్వం భారీగా రుణాలు తీసుకుంటుండడం, టెక్ కంపెనీలు సైతం ఏఐపై పెట్టుబడుల కోసం మూలధనం సమీకరణ కోసం పోటీ పడుతుండడం వల్ల కూడా బాండ్లపై రాబడులు పెరుగుతున్నాయి.

మనపై ప్రభావం ఎందుకు?

బాండ్లపై రాబడులు పెరిగితే ఈక్విటీ మార్కెట్‌లు సాధారణంగా ఒత్తిడిని ఎదుర్కొంటాయి. బాండ్లపై రాబడులు తగ్గినప్పుడు నిధులు ఈక్విటీ మార్కెట్లలోకి వస్తాయి. ప్రస్తుతం మన మార్కెట్ల విషయంలో జరుగుతున్నది ఇదే. అమెరికా ప్రభుత్వ బాండ్లలో రాబడి ఆకర్షణీయంగా మారినప్పుడు, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రిస్క్ ఎక్కువగా ఉండే భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల నుంచి నిధులను వెనక్కి తీసుకుంటారు. వాటిని అమెరికాలో ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ వైపు మళ్లించే అవకాశం ఉంటుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై మెరుగైన రాబడులు వచ్చినప్పుడు ఎలాగైతే మనం రిస్కు కలిగిన పెట్టుబడి సాధానాల జోలికి పోమో.. అదే తరహాలో అన్నమాట. పైగా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్షీణిస్తుండడంతో విదేశీ ఇన్వెస్టర్ల రాబడులు తగ్గుతాయి కాబట్టి వారు మార్కెట్లో అమ్మకాలకు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలోనే దేశీయంగా గత కొన్ని రోజులుగా ఎఫ్ఐఐలు పెద్దమొత్తంలో విక్రయాలకు దిగుతున్నారు. ఈ వారంలోనే రూ.34వేల కోట్ల విలువైన ఈక్విటీలను విక్రయించారు.

10 కోట్ల బ్యారెళ్ల చమురు విడుదల చేస్తాం! - జీ7 దేశాలు



అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలతో ప్రపంచ ఇంధన మార్కెట్లు ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. దీంతో అమెరికాలో డీజిల్ ధర రికార్డు స్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో జీ7 దేశాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఇంధన మార్కెట్లను స్థిరీకరించే ప్రయత్నాల్లో భాగంగా 10 కోట్ల బ్యారెళ్ల చమురు, ఇంధన ఉత్పత్తులను విడుదల చేసేందుకు అంగీకరించాయి. డీజిల్ విడుదల తక్షణమే జరుగుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. వచ్చే 20 రోజుల్లోనే దీనిని విడుదల చేస్తామన్నారు. అయితే, 10 కోట్ల బ్యారెళ్ల చమురును నాలుగు నెలల వ్యవధిలో విడుదల చేయనున్నట్లు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ కార్యాలయం ఓ ప్రకటనలో వెల్లడించింది. అంతర్జాతీయ ఇంధన సంస్థ సమన్వయంతో ఈ చర్యలు తీసుకోనున్నట్లు జీ7 దేశాలు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి.

ఇంధన విక్రయాలపై పరిమితులు వద్దు

ప్రైవేటు రిటెయిలర్లకు సూచించనున్న కేంద్రం



దిల్లీ: పెట్రోలు లేదా డీజిల్ విక్రయాలపై పరిమితులు పెట్టరాదని ప్రైవేటు ఇంధన రిటెయిల్ సంస్థలకు ప్రభుత్వం సూచించనున్నట్లు చమురు కార్యదర్శి నీరజ్ మిత్తల్ పేర్కొన్నారు. జియో-బీపీ, నయారా ఎనర్జీ తమకు చెందిన కొన్ని అవుట్‌లెట్లలో ఇంధన కొనుగోళ్లపై పరిమితులు విధించడం ఇందుకు నేపథ్యం. బల్క్-రిటెయిల్ ధరల మధ్య అంతరం కారణంగా, తక్కువ ధరకు డీజిల్‌ను నిల్వ చేసుకోవడానికి పారిశ్రామిక వినియోగదార్లు పెట్రోలు బంకులకు చేరుకోవడంతో ఆయా సంస్థలు ఈ ఆంక్షలు విధించాయి. ఇంధన విక్రయాలపై పరిమితికి ఎవరినీ అనుమతించమని, అది ఆమోదయోగ్యం కాదని నీరజ్ తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరిలో మార్పులేదన్నారు. రిటెయిల్ డీజిల్ - బల్క్ వినియోగదార్లకు విక్రయించే డీజిల్ ధర మధ్య అంతరం లీటరుకు రూ.50 వరకు ఉండడంతో పారిశ్రామిక వినియోగదార్లు పెట్రోల్ బంకుల్లో భారీ ఎత్తున కొనుగోళ్లు చేపట్టారు. దీంతో జియో-బీపీ రోజుకు ఒక వినియోగదారుకు 50 లీటర్లు పరిమితి పెట్టింది. నయారా తన బంకుల్లో 70-200 లీటర్ల పరిమితి విధించింది.

టీమ్‌ఇండియా కీలక మ్యాచ్‌లు రెండు 'గోల్డ్ మెడల్స్' వచ్చే ఛాన్స్



ఆసియా క్రీడల్లో శుక్రవారం భారత్?కు అద్భుతమైన ఫలితాలు వచ్చాయి. ఒకటి, రెండు కాదు ఏకంగా ఆరు స్వర్ణ పతకాలు వచ్చాయి. అయితే రేపటి ఈవెంట్స్?లోనూ భారత్?కు మరో రెండు పసిడి పతకాలు వచ్చే అవకాశం ఉంది. పురుషుల క్రికెట్, పురుషుల హాకీ జట్లు గోల్డ్ మెడల్‌కు ఒక్క దూరంలో ఉన్నాయి. ఈ విభాగాల ఫైనల్స్‌లో మన అథ్లెట్లు పోటీపడాల్సి ఉంది. ఈ క్రమంలో భారత్‌కు ఛాన్స్?లు ఎలా ఉన్నాయో చూద్దాం!

గోల్డ్ నిలబెట్టుకోవాలని!

భారత క్రికెట్ జట్టు ఈ ఆసియా క్రీడల్లో డిఫెండింగ్ ఛాంపియన్?గా బరిలోకి దిగింది. అందుకు తగ్గట్లే రాణిస్తూ ఫైనల్?కు చేరింది. ఇక ఫైనల్?లో పాకిస్థాన్?ను ఢీ కొట్టనుండడం ఫ్యాన్స్?కు మరింత హై ఫీలింగ్ ఇస్తోంది. అయితే మన చిరకాల ప్రత్యర్థిని చిత్తు చేస్తూ ప్రతిష్ఠాత్మకమైన ఆసియా క్రీడల పసిడి పతకం అందుకోవడం కంటే భారత్?కు అద్భుతమై సందర్భం ఇంకోటి ఉండదు. దీంతో భారత్ మరోసారి ఛాంపియన్ ప్రదర్శన చేసి పాక్?ను ఓడించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. అయితే మ్యాచ్?కు ఆతిథ్యమిస్తున్న నిషిన్ మైదానం అంచనాలకు అందకుండా ఉంది. ఈ మైదానంలో పరుగులు రాబట్టడం అంత సులువేం కాదని సెమీఫైనల్ మ్యాచ్ చూశాక అర్థమవుతోంది. అందుకే బ్యాటింగ్?లో టాపార్డర్? రాణించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా అభిషేక్, తిలక్ వర్మ, శ్రేయస్ అయ్యర్?పై ఆశలు ఉన్నాయి. ఇక ఈ పిచ్? స్పిన్నర్లకు ఎక్కువగా అనుకూలిస్తుంది. దీంతో ఫైనల్?లో స్పిన్నర్లది కీలక పాత్ర ఉండొచ్చు. ఈ లెక్కన భారత్ స్పిన్ విభాగంలో బలంగా ఉండడం కలిసొచ్చే అంశం. ఇక సెమీఫైనల్?లో దిగిన జట్టుతోనే భారత్ ఫైనల్?లో ఆడే అవకాశం ఉంది.

మరోవైపు ప్రత్యర్థి పాకిస్థాన్?ను తేలిగ్గా తీసిపారేయడానికి లేదు. ఎందుకంటే ఇప్పుడున్న జట్టులో చాలామంది కొత్తవాళ్లు ఉన్నారు. వాళ్లు ఎలా ఆడతారు? బలాబలాలేంటి? అనే విషయాలపై మనోళ్లకు అనుభవం తక్కువ. పైగా బౌలర్లు బ్రార్ అహ్మద్, సుఫియాన్ మోకిమ్, సైమ్ అయూబ్, అరాఫత్ రూపంలో నాణ్యమైన ప్లేయర్లు ఉన్నారు. అయితే పక్కా ప్రణాళికతో ఆడితే పాక్?ను ఓడించడం భారత్?కు పెద్ద కష్టమేమీ కాదు.

హాకీ ఎప్పుడంటే?

ఈ క్రీడల్లో పురుషుల హాకీ జట్టు ఓటమి అనేది లేకుండా వరుస విజయాలతో దూసుకెళ్తోంది. అలా అజేయంగా ఫైనల్? దాకా వచ్చింది. ఇప్పుడు ఫైనల్?లో మలేసియాను ఢీ కొట్టనుంది. ఈ మ్యాచ్?లో విజయం సాధించేందుకు భారత్?కు విజయావకాశాలు చాలా మెండుగా ఉన్నాయి. కెప్టెన్ హర్మన్?ప్రీత్ సింగ్, ఫార్వర్డ్ అభిషేక్, దిల్?ప్రీత్ సింగ్, మన్?ప్రీత్ సింగ్? టీమ్‌ఇండియాలో కీలక ప్లేయర్లు. అయితే మన ప్రత్యర్థి మలేసియా కూడా ఓటమి లేకుండా ఫైనల్?కు వచ్చింది. దీంతో ఆ జట్టును తేలిగ్గా తీసుకోకూడదు. మరి అటు క్రికెట్ అయినా, ఇటు హాకీ అయినా పూర్తి ఆత్మవిశ్వాసంతో బరిలో దిగి గోల్డ్ పట్టేయాలని ఆశిస్తూ, 'టీమ్‌ఇండియాకు ఆల్? ది బెస్ట్'.

క్రికెట్ మ్యాచ్? ఫైనల్- భారత్ ఇ పాకిస్థాన్ - మధ్యాహ్నం 1.30 గంటలకు
హాకీ మ్యాచ్ ఫైనల్- భారత్ ఇ మలేసియా- మధ్యాహ్నం 3.30 గంటలకు
ఈ రెండు జట్లు కూడా 2023 హంగ్జౌ ఆసియా క్రీడల్లో గోల్డ్ సాధించాయి. ఇప్పుడు మరోసారి పసిడి ముద్దాడాలని ఆశిస్తున్నాయి

స్పోర్ట్స్

విండీస్‌తో మూడో వన్డే.. టార్గెట్ 'క్లీన్‌స్వీప్'!



భారత్, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న వన్డే సిరీస్‌లో పరుగుల వరద పారుతోంది. తొలి వన్డేలో ఇరుజట్లు కలిపి 500కు పైగా పరుగులు చేస్తే, రెండో వన్డేలో ఏకంగా 800కు పైగా పరుగులు సాధించాయి. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న ఫ్లాట్‌పిచ్‌లపై ఇరుజట్ల బ్యాటర్లు చెలరేగారు. ఇప్పటికే సిరీస్‌లో ఏడు శతకాలు నమోదయ్యాయి. నిర్జీవం లేని పిచ్‌లపై మ్యాచ్‌లు ఆడడంపై కొందరు విమర్శలు గుప్పిస్తున్నారు. బ్యాట్, బాల్ మధ్య సమన్వయం లేదని స్వయంగా భారత హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్ బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం, ఈ నేపథ్యంలో శనివారం జరగనున్న మూడో వన్డేకు బ్యాట్‌కు, బంతికి సమన్వయం కుదిరేలా పిచ్‌ను రూపొందించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే 2-0తో సిరీస్‌ను సొంతం చేసుకున్న టీమిండియా టార్గెట్ క్లీన్‌స్వీప్ దిశగా అడుగులు వేస్తుంది. ఇప్పటికే సిరీస్ సొంతం కావడంతో మొదట జట్టులో మార్పులు చేయాలని భావించింది. కానీ చివరి నిమిషంలో టీమిండియా మేనేజ్‌మెంట్ దానిని ఉపసంహరించుకున్నట్లు తెలుస్తోంది. "టార్గెట్ క్వీన్‌స్వీప్" అని భావిస్తున్న టీమిండియా ఒకటి లేదా రెండు మార్పులు మాత్రమే చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ప్రసిధ్ క్రిష్ణ స్థానంలో సిరాజ్ ఆడే అవకాశముండగా, నితీశ్‌కుమార్ రెడ్డి కూడా జట్టులోకి వచ్చే చాన్స్ లేకపోలేదు. ఇది మినహా తొలి రెండు వన్డేలకు ఆడిన జట్టునే దాదాపు ఆడించాలని చూస్తోంది. భారత జట్టుకు ప్రధాన సమస్యగా మారిన అంశం బౌలింగ్ విభాగమే. మధ్య ఓవర్లలో వికెట్లు తీయడంలో బౌలర్లు ఇబ్బంది పడుతున్నారు. కుల్దీప్ యాదవ్‌కు సహకారం లభించడం లేదు. రవీంద్ర జడేజా కూడా గత ఎనిమిది మ్యాచ్‌ల్లో కేవలం మూడు వికెట్లే తీయడంతో విమర్శలు ఎదుర్కొంటున్నాడు. మరోవైపు.. సిరీస్ కోల్పోయినప్పటికీ వెస్టిండీస్ బ్యాటర్లు అద్భుతంగా రాణిస్తున్నారు. గువాహటి మ్యాచ్‌లో విండీస్ 405 పరుగులు చేసి గట్టి పోటీనిచ్చింది. జాన్ క్యాంప్బెల్, హోప్, అమీర్ జాంగూ శతకాలతో రాణించారు. ముల్లంపూర్‌లో తొలిసారిగా పురుషుల వన్డే మ్యాచ్ జరుగుతుండటంతో, ఇక్కడి పిచ్ బౌలర్లకు కొంతైనా సహకరిస్తుందని ఆశిస్తున్నారు. ఇప్పటికే సిరీస్ కోల్పోయిన వెస్టిండీస్ జట్టు, ఈ ఆఖరి మ్యాచ్లోనైనా విజయం సాధించి పరువు నిలబెట్టుకోవాలని పట్టుదలగా ఉంది.

Edited Printed Published & Owned by Kumpati Suresh D.No : 12, Sirasanambedu, Pellakur Mandal, Tirupati District, Andhra pradesh.
Published at VSAR Publications, D.NO: 403, Panta Street, Tirupati District, Andhra pradesh. . EDITOR KUMPATI SURESH, RNI. NO. APTEL/26/A6853